# నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తొరవ

దర్శించ లేదాయన. సంతపేట వాలుగేర్ల మండపం వద్ద వేదగిరి లక్ష్మీ నృసింహస్వామి. రంగడికి నూతన వస్త్రాలు బహూకరించే సమయంలో ఆయన అలగడం. ఈ సందర్భంగా జరిగే ఎదురుకోల ఉత్సవాన్ని చూడను జనం ఎగబడ్డారు.

## అక్రెడిషన్లు తగ్గాయి

జిల్లాలోని వివిధ దిన, వార పత్రికలలో పనిచేసే విలేఖర్లకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిషన్లు సంఖ్య ఈసారి తగ్గించారు. అక్రెడిషన్ లభించే విలేఖరికి ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే రాయితీ ఇస్తారు. ఈ రాయితీకి కోత పెట్టేందుకు గాను ప్రభుత్వం నానా హంగామా చేసి గతంలో అక్రెడిషన్లు వున్న 270 మంది విలేఖర్ల సంఖ్యను 235కు కుదించింది. గతంలో జర్నలిస్టులు కాని వారు సైతం ఈ అక్రెడిషన్లు కమిటీ ఉదాసీనం మూలంగా పొందారు. ఈసారి అటువంటి తప్పులేమైనా జరిగాయేమో జాబితా పరిశీలించి చెబుతాం. బహిరంగ పర్చవలసిన ఈ అక్రెడిషన్ జాబితాను ఎందుకు మరుగున ఉంచుతున్నారో అర్థం కావడం లేదు.

## పంచాయతీ డబ్బులు స్వాహాచేసిన బిల్ కలెక్టర్

ఆత్మకూరు పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా పనిచేసే టి. వెంకటేశ్వర్లు, ఇళ్లపన్నులు 80వేలు వసూలు చేసి వాటిని కార్యాలయంలో జమ చేయక స్వాహా చేసినట్లు తెలిసింది. అధికారులు పంచాయతీ పన్నుల జమల వ్యవహారం పరిశీలిస్తున్నప్పుడు ఈ స్వాహా విషయం బయటపడింది.

## టెన్త్ పరీక్షాపత్రం వెల్లడి

అధికారుల బాధ్యతా రాహిత్యం కారణంగా పదవ తరగతి పరీక్షా పత్రం ముందుగానే వెల్లడై పోయింది. కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిందీ సంఘటన. 23తేదీ లెక్కలు పేపర్-1 పరీక్షా పత్రాన్ని విద్యార్థులకు ఇవ్వాల్సి ఉండగా, ప్రశ్నపత్రాల కోడ్ నెంబర్‌ను పరిచూసుకోకుండా చీఫ్ సూపరింటెండెంట్ పొరపాటున లెక్కలు పేపర్-2 పంపిణీ చేసారు. ఒక గదిలోని ఇన్విజిలేటర్ పొరపాటును గ్రహించి తెలియజేయడంతో ఇచ్చిన ప్రశ్నాపత్రాలు లాక్కొని, అరగంట ఆలస్యంగా పేపర్-1ను తిరిగి తెచ్చి ఇచ్చారు. చిన్న పొరపాటు మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా 24తేదీ జరిగిన లెక్కలు పేపర్-2 పరీక్షకు ముందు తయారుగా వుంచిన రెండో సెట్ ప్రశ్నాపత్రాలను ప్రభుత్వం వాడింది. ప్రశ్నాపత్రాల వెల్లడి, ఇటువంటి పొరపాట్లు గతంలో జిల్లాలో ఎన్నడూ జరగలేదు. మానవ తప్పిదంగా జరిగిన పొరపాటు వల్ల జిల్లాకు చెడ్డ పేరు వచ్చింది.

## నూతన భవనంలోకి కరూర్‌వైశ్యా బ్యాంక్

నెల్లూరులోని కరూర్ వైశ్యా బ్యాంక్ బృందావనంలో కొత్తగా నిర్మించిన భవనంలోకి మారింది. ఈ సందర్భంగా జరిగిన సభలో కరూర్ వైశ్యా బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్. వెంకట్రామయ్య గుప్త, జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. నరసింహారావు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డి. రఘునాథరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె. వెంకట్రామయ్య, ప్రముఖ డాక్టర్ పి. ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు. 1973లో నెల్లూరులో ప్రారంభమైన కరూర్‌వైశ్యా బ్యాంక్, డిపాజిట్ల సేకరణ చేసిన ప్రైవేట్ బ్యాంక్‌లలో 3వ స్థానంలో వుంది.

## మరణం


నెల్లూరు వేద సంస్కృత కళాశాల రీడర్ డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి తల్లి, మాజీ ప్రిన్సిపల్ సుబ్బరాయశాస్త్రి ధర్మపత్ని వరలక్ష్మమ్మ (77) 3తేదీ మరణించారు. ఈమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వారి కుటుంబానికి మా సానుభూతి.

# సంసారం

మొదటి పేజీ తొరవ

ఎమ్మెల్యేపై తిరుగుబాటు ధ్వజం ఎత్తిన మాట నిజం. రెండు చేతులు కలిసినప్పుడే చప్పట్లు శబ్దం చేస్తాయన్నది సామెత. కాని పరసా రత్నం రెండో చెయ్యి కల్పుతాడని భావించలేము. తగవుకు తలవూపడం ఆయన ప్రవృత్తికి విరుద్ధం.

గూడూరులో బల్లి దుర్గాప్రసాద్‌కు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి మధ్య పచ్చగడ్డి భగ్గుమంటున్నది. ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, చేవూరు విజయమోహన్ రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, శిలం కిరణ్‌కుమార్ తదితరులూ ఒకరినొకరు పతనం చేసుకోవడానికి వెంబద్దు కత్తులు నూరుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పగలు, సెగలు భగభగ మండుతున్నాయిక్కడ! కావలిలో ఓడిన ఛైర్మన్ అభ్యర్థి కేతిరెడ్డి రామకోటారెడ్డికి, ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డికి మాటలు లేవు. తన ఓటమికి ఎమ్మెల్యే బాధ్యుడని ఆయన అక్కసు. స్థానిక నేతలందరూ రెండు పక్షాలుగా చీలిపోయివున్నారు. రాపూరులో నువ్వుల మంజుల వంటి వారు ఎల్లసిరిని శాపనార్థాలు పెడుతున్నారు. ఆత్మకూరులో



జిల్లా పరిషత్ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి. ప్రక్కన సిఇఓ దామోదరం, ఛైర్మన్ కౌసల్య

కొమ్మి లక్ష్మయ్యనాయుడు నుంచి తెలుగుదేశం స్థానిక నేతలందరూ దూరం జరిగిపోతున్నారు.

మొత్తం మీద జిల్లాలో తెలుగుదేశం పార్టీ చిందర వందర అవుతున్నది. మండలాల ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో పార్టీలో ఇన్ని వర్గాలు ఏర్పడడం, నాయకులు జుట్టు, జుట్టు పట్టుకోవడం మోసం ఆ ఎన్నికల నాటికి ఇవి సర్దుబాటైతే ఫర్వాలేదు; లేకుంటే సమస్య తప్పదు.



